# నా ఉద్యోగము మరియు నా యజమాని

## పాఠము - 14

**I** 'నా ఉద్యోగము మరియు నా యజమాని ఎడల నా దృక్పధము ఏలాగు ఉండవలెను'

నీ జీవితములో నీవు ఎదుర్కొను ప్రతి పరిస్థితికి సరియైన సమాధానము ఇచ్చుటకు అధికారము కలిగినది దేవుని వాక్యము బైబిలు గ్రంధము మాత్రమే.

కావున నీ ఉద్యోగ ధర్మమును నిర్వర్తించుటకు నిన్ను నడిపించుటకు అనేక ధర్మసూత్రములు బైబిలు నందు కలిగియుండుట ఆశ్చర్యకరము కాదు. మనయొక్క వయోజన జీవితములో నాల్గవ వంతు సమయము ఉద్యోగము చేయుటకు వినియోగించుచున్నాము. ఈ బాధ్యతను ఏలాగు నిర్వర్తించవలెనని ప్రభువు కోరుచున్నాడో తెలిసికొనుట నీ అభివృద్ధికి మూలము.

కావున, నీవు ప్రయోజన కరమైన దైవసేవకుడివిగా ఉండ వలెనంటె, ఆవిధముగా కేవలము నాల్గింట మూడు వంతులు జీవితము మాత్రమే కాక, జీవితకాలమంతా ప్రవర్తించుటకు నేర్చుకొనవలసియున్నది.

ఈ పాఠము, నీవు దేవుడు కోరిన విధముగా ఎదుగుటకు ఉద్యోగివైనా లేక యజమానుడవైన, సహాయపడును.

1. రక్షించబడిన వారందరు 'పూర్తి సమయము దేవుని దాసులుగా' నుండుటకు పిలువబడియున్నారు.
   a) నీ వ్యాపకము యేసుక్రీస్తును సేవించుటయే అని ఎఫెసి 4:1 తెలియజేయుచున్నది.
   b) రక్షించబడిన ప్రతి విశ్వాసి క్రీస్తు యొక్క శరీరమునందు విడదీయరాని భాగము, మరియు సభ్యుడు, కనుక ప్రతి విశ్వాసియొక్క పని ప్రాముక్యమైనది. విశ్వాసియైన ప్రతి క్రైస్తవుడు ప్రభువు పనిలో పాలు పొందవలెనని దేవుడు కోరుచున్నాడు. Iకొరింధి 12:12-27, ఎఫెసి 4:11-16.
   c) నీవు మందిరమునకు వెళ్ళునపుడు మాత్రమే గాక, నీవు అన్ని సమయములలో దేవుని పనియందు నిమగ్నమై ఉండవలెను. Iపేతురు 3:15, IIతిమోతి 4:2

**II** నీ ఉద్యోగము లేక నీ సంపాదన యొక్క ప్రధాన అంశము, పరిచర్యకు ఉపయోగపడవలెననునది.

a) అయితే, నీ మొదటి పరిచర్య నీ కుటుంబమునకు చెందవలెను. Iతిమోతి 3:5, 5:8.

b) నీ రెండవ పరిచర్య నీ సంఘమునకు అనగా విశ్వాస గృహమునకు చెందవలెను. గలతి 6:10.

c) నీ మూడవ పరిచర్య, నశించినవారిని రక్షించుటకు చెందవలెను. IIకొరింధి 5:20.

d) మనము గత పాఠములో చూచిన రీతిగా, నీ సంపాదన నీ ఉద్యోగము ప్రభువు సేవకు లోపరచబడవలెను. ఆ సంపాదన అంతయు పై చెప్పబడిన మూడు విధములుగా దేవుని మహిమ కొరకు వినియోగింపబడవలెను.

**III** నా ఉద్యోగము పట్ల నా దృక్పథము ఏలాగుండవలెను?

నీ ఉద్యోగము ప్రభువు పరిచర్య చేయుటకు అవకాశముగా భావించవలెనేగాని, అది సంపాదన కొరకైనదిగా భావించరాదు.

a) అనేకమంది రక్షింపబడిన విశ్వాసులకు, నశించినవారిని చేరుటకు వారి సహ ఉద్యోగులే వారికి గొప్ప అవకాశము.

b) వారికి యేసుక్రీస్తు ప్రభువును గూర్చిన గొప్ప సాక్ష్యము నీ జీవితము మాత్రమే కావచ్చును.

   1) వారికి యేసుక్రీస్తు వెలుగుగా నీవు వున్నావు. మత్తయి 5:14-16.

   2) నీ జీవితము దేవుని వాక్యమునకు ప్రతిబింబముగా ఉండవలెను. IIకొరింధి 3:2

c) నీవు ఎక్కువ కాలము నీ సహ ఉద్యోగులతో గడుపుచున్నావు కనుక వారిమీద నీ ప్రభావము ఉండగలదు. క్రొత్తవారికి సాక్షమిచ్చుటకు మంచి అవకాశములున్ననను, క్రైస్తవ విశ్వాసమును గూర్చిన సాక్ష్యమును ప్రత్యక్ష్యముగా ఎక్కువకాలము చూచుటకు వున్న అవకాశమువలన, వారిని ప్రభువునొద్దకు ఆకర్షించుట సులభమగును.

**IV** నా యజమానుల పట్ల మరియు నేను పని చేయు కార్యాలయము పట్ల నా దృక్పథము ఎట్లుండవలెను?

a) యేసుక్రీస్తు ప్రభువు నీ యజమానుడైనట్లుగా నీ సేవా ధర్మము ఉండవలెను. ఎఫెసి 6:5-8, కొలస్సి 3:22-24.

b) యజమానుని స్థానమునకున్న అధికారమును నీవు గౌరవించవలెను. నిజానికి, ఏ యజమానుడు అన్ని విషయములలో సరియైన నిర్ణయము తీసికొనలేడు, కాని నీవు మాత్రము వారి నాయకత్వమునకు లోబడి, ఆ పరిస్థితిని అవకాశముగా తీసికొని, నీ క్రైస్తవ సాక్ష్యమును కనుపరచవలెను. తీతు 2:9-10.

c) నీ కార్యాలయము యొక్క ఆస్తి నీది కాక పోయినను, నీ ఆస్తిగా కాపాడవలెను. లేవి 19:11.

d) నీ కార్యాలయము యొక్క సమయమునకు అధిక ప్రాధాన్యమివ్వవలెను. ఎనిమిది గంటల జీతము కొరకు ఎనిమిది గంటల పని చూపవలెను. IIకొరింధి 8:21, కొలస్సి 3:22.

e) నీ యజమానులు సంతోషించునట్లుగా, నీ శక్తి కొలది పని చేయవలయును. రోమా 12:11, Iకొరింధి 10:24, సామెతలు 10:4, 18:9, 21:25, 22:29

ఈ విషయమై యోసేపు బైబిలంతటిలో ప్రాముఖ్యమైన మాదిరిగా నున్నాడు. ఆదికాండము 39-50.

f) ఇతరుల సోమరితనము నిన్ను ఆటంకపరచకుండునట్లు నీ పని యందు ధ్యానముంచుము. Iధెస్సలోనిక 4:11, IIధెస్సలోనిక 3:10-13.

**V** తన యజమాన్యములో పనిచేయు వ్యక్తులతో ఏవిధముగా వ్యవహరించవలెనో కూడా దేవుని వాక్యము బైబిలు యజమానుని నిర్దేశించుచున్నది.

a) నేను నా పనివారిని న్యాయముగాను సమానముగాను చూచుచున్నానా? నేను అనుసరించని ప్రమాణములను వారికి నిర్ణయించుచున్నానా? కొలస్సి 4:1, ఎఫెస్సి 5:9.

b) నా చుట్టునున్న వారి అక్కరలతో నిమిత్తము లేకుండా నేను స్వార్థముతో వ్యవహరించుచున్నానా? ఫిలెమోను 2:2-3.

c) అనేక సంగతులను నిర్ధేశించుటకు ప్రయత్నించుచున్నానా?

నీకు హెచ్చింపు గాని బదిలి కాని వచ్చునపుడు ఈ సంగతులను ఆలోచించుము.

1) బైబిలు లోని ఒక గొప్ప సత్యము 'మిక్కిలి 'కొంచెములో నమ్మకముగా ఉండువాడు ఎక్కువలోను నమ్మకముగా ఉండును' లూకా 16:10. కావున నీకున్న దానిని నీవు సమర్ధవంతముగా చేయగలవు.
2) ఎక్కువ బాధ్యతలు గలిగి యున్నచో ఎక్కువ సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చునని జ్ఞాపకముంచుకొనవలెను. యాకోబు 3:1, ప్రసంగి 8:9.
3) ఎక్కువైన బాధ్యతలు ఎక్కువ సమయమును ఎక్కువ శక్తిని కోరును. కనుక నీ క్రొత్త బాధ్యతలు నీ దేవుని సేవను ఆటంకపరచకుండ చూచుకొనుము. IIతిమోతి 2:4.

d) నీవు నాయకుడవైయుండియు, దాసుని స్వభావము కలిగి యుండవలెను. మార్కు 10:42-45, Iకొరింధి 9:19, 10:33.

ప్రాధమిక ప్రశ్నలు

a) నా ఉద్యోగ బాధ్యతలు, నా ఆత్మీయ జీవితమునకు ఆటంకములు కలిగించునా?

1) సంఘ కార్యక్రమములకును, నీ ఉద్యోగ సమయమునకును మధ్య ప్రాధాన్యత సమస్యలు ఏర్పడును. కాని చిన్న చిన్న సమస్యల విషయమై ఉద్యోగమును వదిలి వేయలేము. మరియు ఉద్యోగము కూడా పరిచర్య సమయమేనని గ్రహించవలెను. అయితే, ఉద్యోగము విషయమై నీ సంఘ బాధ్యతలను విస్మరింపరాదు. రెండిటి మధ్య సమన్వయమును పాటించవలెను.
2) నీ ఉద్యోగ బాధ్యతలు బైబిలు సత్యమునకు విరుద్దముగా నున్నపుడు, నీవు ఒక సరహద్దు ఏర్పరచుకొనవలెను.
   i. నీ యజమానుని కొరకు అబద్దమాడుట కాని దొంగిలించుట గాని, ఇతర దైవ ఆజ్ఞలను మీరుట గాని చేయకూడదు.
   ii. నీవు పని చేయుచోట వచ్చు శోధనలు ఎదుర్కొనుటకు మెలకువగా నుండుము.

iii. నీ చుట్టు జరుగుచున్న పాపయుక్తమైన పనులకు దూరముగా నుండుము.

b) ఉద్యోగములో వచ్చు 'హింస' ను ఏలాగు ఎదుర్కొనవలెను?

1) మన సమాజములో వచ్చు 'హింస' క్రైస్తవుని అజ్ఞానము వలన మరియు ప్రభువుకు నమ్మకముగా లేక పోవుట వలన కూడ కలుగుచున్నది. నీవు హింసింపబడుచున్నచో రెండు కారణములలో ఒక దాని వలన కలుగుచున్నది, నీ ప్రవర్తన సరిగా అనగా క్రైస్తవ సాక్ష్యమునకు అనుగుణముగా లేకపోవుట లేక నీ మంచి సాక్ష్యము ఇతరులకు అభ్యంతరకరముగా నుండుట. 1పేతురు 3:16-17

2) నీవు నిజముగా యేసుక్రీస్తును సేవించుచున్నచో లోకము నుండి కొంత ఎదిరింపును ఊహించుము. 2తిమోతి 3:12.

3) ఆ ఎదిరింపును ఏ విధముగా ప్రభువుకు అప్పగింపవలెనో నేర్చుకొనుము. Iపేతురు 2:18-23.

c) ఉద్యోగము కొరకు వెదుకునప్పుడు ఏ సంగతులు జ్ఞాపకముంచుకొనవలెను?

1) ఈ విషయమై ప్రభువు సన్నిధిని ప్రార్థించినావా? ఫిలిప్పి 4:6-7, యాకోబు 1:5.

2) దేవుడు దేనిని నీ జీవితములో కట్టుటకు ఉద్దేశించినాడో, దానిని నీ క్రొత్త ఉద్యోగ బాధ్యత పాడుచేయునేమో ఆలోచించినావా? ఇది చాలా క్లిష్టమైన సమస్య కాని భయపడవద్దు.

3) నీవు వేరే ప్రాంతమునకు వెళ్ళవలసి వచ్చినచో అక్కడ నీ ఆత్మీయ అక్కరలు తీర్చగల సంఘమున్నదా?

ఇది చాలా ప్రాముఖ్యమైన విషయము. ఇది కనుక నీ విషయములో వాస్తవమైతే, 8వ, పాఠములో చెప్పబడిన సూత్రములను, సరియైన సంఘమును కనుగొనుటకు ఉపయోగించుము.

4) ఒకవేళ, నీవు నీ ఉద్యోగమును మార్చవలెనను కొనినచో నీవు ప్రస్తుతము ఎదుర్కొనుచున్న బాధ్యతలనుగాని, సరిచేయవలెనముకొనుచున్న పరిస్థితి నుండి గాని తప్పించుకొనచూచుచున్నావా?

## ముఖ్యాంశములు

పేరు:..........................................................................................................

1) ఎందుకు రక్షించబడిన క్రైస్తవులందరు 'పూర్తి సమయము క్రైస్తవ పరిచర్య' కొరకు పిలువబడిరి. ప్రతి కారణము కొరకు వాక్యమును ఉదహరించుము.

అ.

ఆ.

ఇ.

2) నీ ఉద్యోగము లేక నీ సంపాదన యొక్క ప్రాముఖ్యమైన ఉద్దేశ్యము సువార్తను ప్రకటించుటకు అనగా క్రైస్తవ పరిచర్యకొరకు. నీకున్న మూడు విధములైన పరిచర్యలను వ్రాయుము.

అ.

ఆ.

ఇ.

3) నీ ఉద్యోగము ఏ విధముగా నీ పరిచర్యకు అవకాశముగా భావించవలెను?

అ.

ఆ.

ఇ.

4) నీవు పనిచేయు కార్యాలయము లేక నీ యజమానుని ఎడల నీ బాధ్యతలు ఏలాగుండవలెను.

అ.

ఆ.

ఇ.

ఈ.

ఉ.

ఊ.

5) యోసేపు జీవితములో తన యజమానుని ప్రభావితము చేసిన విషయములు నీవు గమనించిన వాటిని పేర్కొనుము.

అ.

ఆ.

ఇ.

6) యజమానుడవుగా నీ పనివారి పట్ల నీ ప్రవర్తన ఏలాగు వుండవలెనో నిన్ను నీవు పరీక్షించుకొనవలసిన విషయములు ఏమి?

అ.

ఆ.

ఇ.

ఈ.

7) పదోన్నతిని అంగీకరించునపుడు నీవు తీసికొనవలసిన నిర్ణయములను వ్రాయుము.

అ.

ఆ.

ఇ.

ఈ.

8) నీ ఉద్యోగ ధర్మమును నిర్వర్తించునపుడు, నీ బాధ్యతకు ఆటంకము కలిగించుచున్నపుడు నీవు ఏమి చేయవలయును?

9) ఉద్యోగవిధులు కొన్నిసార్లు దేవుని వాక్యమునకు విరుద్ధముగా వుండును. అటువంటి మూడు విషయములను వ్రాయుము.

అ.

ఆ.

ఇ.

10) నీ క్రైస్తవ విశ్వాసమును బట్టి నీవు పనిచేయు స్థలములో నిన్ను ఆటంకపరచువారి పట్ల ఏ విధముగా వ్యవహరించవలెను.

అ.

ఆ.

ఇ.

11) క్రొత్త ఉద్యోగము కొరకు వెదకుచున్నయెడల నీవు గమనించవలసిన విషయములేవి.

అ.

ఆ.

ఇ.

ఈ.

12) ఈ పాఠము యొక్క ప్రధానాంశమును క్లుప్తముగా వ్రాయుము.

ముఖ్యమైన కంఠత వాక్యములు
2 తిమోతి 2:4, మార్కు 10:44-45, కొలస్సి 3:23

అవును/కాదు

1. నీ ఉద్యోగము సంపాదన మాత్రమే.
2. నీ ఉద్యోగ ఉన్నతి నీ అభివృద్ధికి కొలబద్ధ.
3. నీ యజమానుడెప్పుడు సంఘ విషయములలో ఎప్పుడు కలుగ చేసికొనరాదు.

ఈ పాఠములో కాని ఇతర పాఠములలో కాని ఏదేని ప్రశ్నలున్నచో తెలుపవలసినది.